CSB IAS ACADEMY

1. ఒక పెద్ద ఘనానికి ఆరు వైపులా రంగు వేసి, దాన్ని ఒక నిర్దిష్ట సంఖ్యలో సమానమైన చిన్న ఘనాలుగా కత్తిరించారు. ఆ చిన్న ఘనాల్లో, 8 ఘనాలకు ఏ ముఖానికి కూడా రంగు వేయలేదు. రెండు ముఖాలకు మాత్రమే రంగు వేయబడ్డ చిన్న ఘనాలెన్ని ?

(1) 18 (2) 24
(3) 6 (4) 12

2. ఒక వేళ, AB39 + C6B8B = 4292C అయితే A + 2B + 3C విలువ ఎంత ? (A, B మరియు C అనే మూడు అక్షరాలు 1 నుండి 9 వరకు గల అంకెల్లో మూడు వివిధ అంకెలను సూచిస్తాయి. ఏ అంకె కూడా ఒక అక్షరం కంటే ఎక్కువ అక్షరాలను సూచించదు)


(1) 21 (2) 22
(3) 23 (4) 24

3. ఒక నిర్దిష్ట కోడ్ భాషలో SORT ని 2169 గా, TEST ని 5122 గా, DOG ని 368 గా, GOAT ని 6243 గా కోడ్ చేస్తే. అదే భాషలో ROAST ని ఏవిధంగా కోడ్ చేస్తారు ?

(1) 21946 (2) 49623
(3) 91463 (4) 64829

4. క్రింది ఇచ్చిన బార్ చార్ట్‌లో ఒక కుటుంబం యొక్క నెలసరి ఖర్చులు (వేల రూపాయల్లో) ఐదు నెలలు అయిన రెండు సంవత్సరాల కాలానికి ఇవ్వబడ్డాయి. 2021, 2022 సంవత్సరాల సగటు నెలసరి ఖర్చుల మధ్య నిష్పత్తి ఎంత ?

**ఒక కుటుంబం యొక్క నెలసరి ఖర్చులు**




(1) 32 : 37 (2) 34 : 37
(3) 33 : 37 (4) 34 : 39

5. ఒక గడియారం ప్రతిగంటకి 5 నిమిషాలు కోల్పోతుంది. ఆ గడియారంలో బుధవారం ఉదయం 8 గంటలకు సరైన సమయాన్ని చూపెట్టేలా సరిచేస్తే, మళ్ళీ ఆ గడియారం సరైన సమయాన్ని ఎప్పుడు చూపుతుంది ?

(1) ఉదయం 8 గంటలు, బుధవారం
(2) సాయంత్రం 8 గంటలు, బుధవారం
(3) ఉదయం 8 గంటలు, మంగళవారం
(4) సాయంత్రం 8 గంటలు, మంగళవారం

6. రాము తన కొడుకు అయిన రాఘవతో ఈ విధంగా చెప్పెను, "నువ్వు పుట్టినప్పుడు నా వయస్సు, నీ ప్రస్తుత వయస్సులో సగము." రాము యొక్క ప్రస్తుత వయస్సు 60 సంవత్సరాలు అయితే రాఘవ పుట్టినప్పుడు రాము వయస్సు ఎంత ? (సంవత్సరాల్లో)

(1) 25 (2) 19
(3) 20 (4) 22

7. ఒక వేళ 25 # 5 = 5, 10 @ 2 = 20, 5 & 3 = 8 మరియు 10 $ 6 = 4, అయితే క్రింది దాని విలువ ఎంత ?

20 $ 6 @ 1 & (20 # 10)

(1) 16 (2) 22
(3) 20 (4) 18

8. క్రింది శ్రేణిలో అన్ని రెండు అంకెల సంఖ్యల మొత్తం ఎంత ?

1, 8, 15, 22, ....

(1) 741 (2) 742
(3) 750 (4) 759

9. A, B, C, D, E మరియు F అనే ప్రదేశాలు వివిధ సమూహాలు లేదా వివిధ గుర్తింపులు కలిగి ఉన్నాయి. A హిల్ స్టేషన్ కాదు. B మరియు E లు చారిత్రాత్మక ప్రదేశాలు కావు. D మరియు F లు పారిశ్రామిక నగరాలు కావు. A మరియు D లు చారిత్రాత్మక ప్రదేశాలు కావు. A మరియు B లు ఒకే విధంగా ఉంటాయి. చారిత్రాత్మక ప్రదేశం కాని, హిల్ స్టేషన్ మరియు పారిశ్రామిక నగరం అయిన ప్రదేశం ఏది ?

(1) F (2) C
(3) B (4) E

10. క్రింది శ్రేణిలో తప్పిపోయిన పదాన్ని కనుక్కోండి :

ANBO, ______ , DQER, FSGT

(1) CPRS (2) CPBO
(3) CPDQ (4) CRGT

11. ఒక వ్యక్తి, ఒక ఫోటోలో ఉన్న బాలున్ని చూపిస్తూ ఈ విధంగా చెప్పెను, "ఈ ఫోటోలో ఉన్న బాలుడు, నా సోదరుని తండ్రి యొక్క కూతురి యొక్క కొడుకు." ఆ వ్యక్తి, ఫోటోలో ఉన్న బాలుడికి ఏమవుతాడు ?

(1) మేన మామ (2) తాత
(3) తండ్రి (4) సోదరుడు

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

CSB IAS ACADEMY

**12.** రెండు ప్రకటనలు, I, II, III మరియు IV నే నాలుగు ముగింపులు క్రింద ఇవ్వబడ్డాయి. ప్రకటనలను జాగ్రత్తగా చదివి సాధారణంగా తెలిసిన వాస్తవాలను విస్మరించి, తార్కికంగా ఏ ముగింపులు అనుసరిస్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు :
ఏ పులి కుడా ఏనుగు కాదు.
ఏనుగులు అన్ని సింహాలు.


ముగింపులు :
I. కొన్ని సింహాలు పులులు.
II. అన్ని సింహాలు పులులు.
III. కొన్ని సింహాలు ఏనుగులు.
IV. కొన్ని సింహాలు ఏనుగులు కావు.


(1) ముగింపులు III మరియు IV మాత్రమే అనుసరిస్తాయి
(2) ముగింపులు II, III మరియు IV మాత్రమే అనుసరిస్తాయి
(3) ముగింపులు I మరియు II మాత్రమే అనుసరిస్తాయి
(4) ముగింపులు I, II మరియు III మాత్రమే అనుసరిస్తాయి


**13.** రామ్, శ్యామ్ ల వయస్సుల లబ్ధం 240. రామ్ వయస్సు కంటే, రెండు రెట్ల శ్యామ్ వయస్సు 4 సంవత్సరాలు ఎక్కువ అయితే, శ్యామ్ వయస్సు ఎంత ? (సంవత్సరాల్లో)


(1) 24 (2) 44
(3) 12 (4) 20


**14.** క్రింద ఇచ్చిన పటాన్ని ఒక బాక్స్ గా మలిచారు. పటాన్ని మలిచినప్పుడు తయారయ్యే సరైన బాక్స్‌ని గుర్తించండి.




(1) 


(2) 


(3) 


(4) 


**15.** ఒక వేళ, జూన్ 15, 2023 గురువారం అయితే అక్టోబర్ 24, 2028 న ఏ వారం అవుతుంది ?

(1) శుక్రవారం
(2) మంగళవారం
(3) బుధవారం
(4) గురువారం

**16.** క్రింది శ్రేణిలో ఇమడని సంఖ్యని కనుక్కోండి :
5, 12, 51, 311, 2497, 24961

(1) 2497 (2) 24961
(3) 51 (4) 311

**17.** ఒక వేళ P = +, Q = ×, R = ÷, S = − మరియు T = '%' యొక్క' అయితే
225 Q 3 R 15 S 20 P 67 S 20 T 160
విలువ ఎంత ?

(1) 55 (2) 60
(3) 45 (4) 50

**18.** ఒక నిర్దిష్ట కోడ్ భాషలో GENETICS అనే పదాన్ని HCQAYCJK గా కోడ్ చేస్తే, అదే భాషలో ANALYTICS యొక్క కోడ్ ఏంటి ?

(1) BLDHENPUB
(2) BLDDHNPVB
(3) BLDDHNPUB
(4) BLDHDNPVB

**19.** క్రింది శ్రేణిలో తరువాత వచ్చే సంఖ్య ఏది ?
9, 4·5, 13·5, 74·25, 594, ?

(1) 6534 (2) 6831
(3) 6237 (4) 5940

**20.** క్రింది శ్రేణిలో తప్పిపోయిన సంఖ్యని కనుక్కోండి ?
7, 8, 20, ?, 292, 1485

(1) 45 (2) 69
(3) 50 (4) 55

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

21. 2020 – 21 లో రంగాల వారీ TS-iPASS పెట్టుబడి (కోట్ల రూపాయలలో) ఆధారంగా క్రింది వాటిని ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. సౌర మరియు ఇతర పునరుత్పాదక ఇంధనం

B. థర్మల్ విద్యుత్ ప్లాంట్లు

C. ఎరువులు

D. ఫార్మాస్యూటికల్ మరియు రసాయనాలు

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C, D

(2) C, D, B, A

(3) B, C, D, A

(4) B, A, D, C

22. తెలంగాణ వస్త్ర మరియు దుస్తుల విధానం 2017 – 22 క్రింద అందించే ప్రోత్సాహకాలకు సంబంధించిన క్రింది జతలను పరిగణించుము :

| ప్రోత్సాహకం రకం | | ప్రోత్సాహకం |
|---|---|---|
| A. మూలధన రాయితీ | : | 40 కోట్ల రూపాయల వరకు |
| B. వడ్డీ రాయితీ | : | సంవత్సరానికి 6 శాతం చొప్పున 8 సంవత్సరాల వరకు |
| C. విద్యుత్ రాయితీ | : | యూనిట్‌కు 1·5 రూపాయల వరకు |
| D. రాష్ట్ర వస్తు సేవల పన్నును తిరిగి పొందటం | : | 7 సంవత్సరాల వరకు 100% |

పై వాటిలోనుండి ఒప్పుగా జతపరిచిన జతలను ఎంపిక చేయుము :

(1) A మరియు D మాత్రమే

(2) A, B, C మరియు D

(3) A మరియు C మాత్రమే

(4) B మరియు D మాత్రమే

23. తెలంగాణా రాష్ట్ర ఆవిష్కరణ విధానం – 2016 యొక్క విస్తృత స్తంభాలకు సంబంధించి క్రింది వాటిని జత పరచుము :

| స్తంభం పేరు | స్తంభం సంఖ్య |
|---|---|
| A. మానవ మూలధనం | I. ఒకటి |
| B. భౌతిక మౌలిక వనరులు మరియు ప్రోగ్రామ్ నిర్వహణ సామర్థ్యాలు | II. మూడు |
| C. పెట్టుబడి నమూనాలు మరియు మూలధనం | III. రెండు |
| D. పరిశ్రమతో అనుసంధానం | IV. నాలుగు |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-II; B-III; C-I; D-IV

(2) A-III; B-IV; C-II; D-I

(3) A-I; B-II; C-IV; D-III

(4) A-II; B-I; C-III; D-IV

24. తెలంగాణ రాష్ట్ర రైతు బంధు పథకానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

A. 2020 – 21 తెలంగాణ బడ్జెట్‌లో, 65·4% వ్యవసాయ బడ్జెట్ రైతుబంధు కొరకు కేటాయించబడింది.

B. 2020 – 21 తెలంగాణ బడ్జెటలో, మొత్తం బడ్జెటలో 7·7% రైతుబంధు కొరకు కేటాయించబడింది.

C. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని 2016వ సంవత్సరంలో ప్రారంభించింది.

D. 2020 వ సంవత్సరంలో, రైతుబంధు లబ్ధి దారులలో 80% చిన్న మరియు సన్నకారు (marginal and small) రైతులు ఉన్నారు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే

(2) A మరియు C మాత్రమే

(3) D మాత్రమే

(4) B మాత్రమే

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**25.** డెవలప్‌మెంట్ మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫీస్ (DMEO) లక్ష్యాలు ఏవి ?

A. డేటా ఇన్ఫార్మెటిక్స్ సంబంధించిన కేంద్రీకృత డిపాజిటరీని అభివృద్ధి చేయడం

B. డేటా ఆధారిత విధాన రూపకల్పనను ప్రారంభించడం

C. పనితీరు కొలమానాల కఠినమైన ట్రాకింగ్‌ను సంస్థాగతీకరించడం

D. ప్రధాన స్రవంతి కఠినమైన ఫలితాల పర్యవేక్షణ, మూల్యాంకనానికి వ్యవస్థాపిత పూర్తి పరిసర సామర్థ్యాలను బలోపేతం చేయడం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మరియు D మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

**26.** భారత ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు రెండూ స్వతంత్ర అధికార పబ్లిక్ రికార్డ్ ఆఫీస్‌ల స్థాపన కోసం, కింది వాటిలో ఏది సిఫార్సు చేసింది ?

(1) రెండవ పరిపాలన సంస్కరణల కమీషన్
(2) సమాచార హక్కుపై పార్లమెంటరి జాయింట్ వర్కింగ్ గ్రూప్
(3) గిరీస్ రామచంద్ర దేశ్‌పాండే vs. కేంద్ర సమాచార కమీషన్ పై సుప్రీం కోర్టు తీర్పు
(4) సుపరిపాలనపై నీతి ఆయోగ్ టాస్క్ ఫోర్స్

**27.** MGNREGA కి సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. MGNREGA లో వేతనాలు పొందే వారు ప్రాథమిక వాటాదారులు.

B. MGNREGA లో కింద చేపట్ట వలసిన పనులను ఫీల్డ్ ఆఫీసర్ సిఫార్సు చేస్తారు.

C. గ్రామసభ పథకం అమలుపై సామాజిక తనిఖీని నిర్వహిస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A, B మరియు C
(2) C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A మరియు C మాత్రమే

**28.** ఈ కింది ఏ చట్టం అది రూపొందించబడిన సంవత్సరానికి సంబంధించి సరిగా జతపరచబడ **లేదు** ?

(1) 2009 : RTE చట్టం
(2) 2012 : జాతీయ ఆహార భద్రతా చట్టం
(3) 2005 : సమాచార హక్కు చట్టం
(4) 2005 : MGNREG చట్టం

**29.** నీతి ఆయోగ్ సంస్థాగత ఫ్రేమ్ వర్క్‌నకు సంబంధించి, ఈ కింది వాటిలో ఏది సరిగా జతపరచబడ **లేదు** ?

(1) ఎక్స్-అఫీషియో సభ్యులు : గరిష్ఠంగా నలుగురు
(2) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ : మూడేళ్ళ-కాలానికి రాష్ట్రపతిచే నియమించబడతారు
(3) చేయిర్‌పర్సన్ : భారత ప్రధాన మంత్రి
(4) పార్ట్-టైమ్ సభ్యులు : గరిష్ఠంగా ఇద్దరు

**30.** భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్య విధానానికి సంబంధించి ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. విదేశీ వాణిజ్య విధానం అనేది భారత దేశంలో వస్తువుల దిగుమతి, ఎగుమతికి సంబంధించిన విషయాలలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (DGFT) ఏర్పాటు చేసిన మార్గదార్శకాలు, సూచనల సమూహం.

B. భారత ప్రభుత్వ విత్త మంత్రిత్వశాఖ ప్రతి ఐదు సంవత్సరాలకు ఎగుమతి, దిగుమతి విధానాన్ని ప్రకటిస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

**31.** ఆయుష్మాన్ భారత్ లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల (HWC) సేవలు ఇవి :

A. గర్భదారణ, ప్రసవ సమయంలో సంరక్షణ

B. అంటు వ్యాధుల నిర్వహణ

C. ప్రాథమిక నోటి ఆరోగ్య సంరక్షణ

D. మానసిక ఆరోగ్య వ్యాధి స్క్రీనింగ్, ప్రాథమిక నిర్వహణ.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A, B, C మరియు D
(4) A మరియు B మాత్రమే

**32.** ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్ (TIES) ప్రధానంగా దీని ద్వారా అమలు చేయబడుతుంది :

(1) విత్త మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
(2) రోడ్డు, భవనాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
(3) మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్, భారత ప్రభుత్వం
(4) మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, భారత ప్రభుత్వం



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**33.** ఈ కింది ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీలను వాటి ప్రధాన కార్యాలయాలతో జతపరచండి :

| ఏజెన్సీ | | ప్రధాన కార్యాలయం |
|---|---|---|
| A. FAO | I. | న్యూయార్క్ |
| B. UNIDO | II. | జెనివా |
| C. ILO | III. | రోమ్ |
| D. UNESCO | IV. | పారిస్ |
| | V. | వియన్నా |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-V; B-IV; C-I; D-II

(2) A-III; B-V; C-II; D-IV

(3) A-IV; B-III; C-II; D-I

(4) A-II; B-I; C-IV; D-V

**34.** ఈ కిందిది యునైటెడ్ స్టేట్స్ మరియు సోవియట్ యూనియనలను యుద్ధానికి సమీపంగా తీసుకువచ్చిన ప్రధాన ఘర్షణ :

(1) క్యూబా క్షిపణుల సంక్షోభం

(2) అంగోలా అంతర్యుద్ధం

(3) కాంగో సంక్షోభం

(4) సూయజ్ కాలువ సంక్షోభం

**35.** కింది జతలలో ఏవి సరిగా జతపరచబడినాయి ?

| | | |
|---|---|---|
| A. ASEAN సచివాలయం | : | బ్యాంకాక్, థాయిలాండ్ |
| B. SAARC సచివాలయం | : | ఖాట్మాండు, నేపాల్ |
| C. యూరోపియన్ యూనియన్ (EU) | : | బ్రసెల్స్, బెల్జియం |
| D. ఆఫ్రికన్ యూనియన్ (AU) | : | అడిస్ అబాబా, ఇథియోపియా |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే

(2) A మరియు B మాత్రమే

(3) A, B మరియు C మాత్రమే

(4) A, B, C మరియు D

**36.** టిబెట్ సమస్యకు సంబంధించి ఈ కింది అంశాలను పరిగణించండి :

A. టిబెట్‌ను ఆక్రమించుకుంటామని చైనా ప్రకటించినపుడు టిబెట్ సమస్యపై చర్చలు ప్రతిపాదిస్తూ భారతదేశం నిరసన లేఖను పంపింది.

B. 1954 లో, చైనా-భారతదేశం శాంతియుత సహజీవనం ఐదు సూత్రాలపై ఒప్పందంలో భాగంగా టిబెట్‌లో చైనా పాలనను భారతదేశం అంగీకరించింది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**37.** G-20 కి సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. ఆర్థిక మంత్రుల మరియు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల వేదికగా 1999 లో G-20 స్థాపించబడింది.

B. G-20 రాజ్య/ప్రభుత్వ అధిపతుల స్థాయికి ~~2010~~ 2008 లో అప్ గ్రేడ్ చేయబడింది.

C. G-20 విస్తరించబడిన ఎజెండాలో వాణిజ్యం స్థిరమైన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, ఇంధనం, పర్యావరణం, వాతవరణ మార్పు, అవినీతి నిర్మూలన వంటి అంశాలు ఉన్నాయి.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) B మరియు C మాత్రమే

(2) A మరియు C మాత్రమే

(3) A మరియు B మాత్రమే

(4) A, B మరియు C

**38.** కింది రెండవా ప్రపంచ యుద్ధ సంఘటనలను కాలక్రమానుసారం అమర్చండి :

A. పశ్చిమ ఫ్రాన్స్‌లో నార్మాండి దండయాత్ర (1944)

B. జర్మన్ – సోవియట్ నాన్ అగ్రెషన్ ఒప్పందం (1939)

C. హిరోషిమా మరియు నాగసాకిలపై అమెరికా అణుబాంబు దాడి (1945)

D. పెర్ల్ హార్బరుపై జపాన్ దాడి (1941)

E. స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం (1942-43)

సరైన క్రమాన్ని ఎంపిక చేయండి :

(1) E, B, D, A, C

(2) B, D, E, A, C

(3) D, C, A, E, B

(4) A, D, C, E, B

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

39. భారత దేశంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పథకానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలను గమనించుము :

A. రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రైవేట్ పెట్టుబడిదారుల భాగస్వామ్యంతో పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధి వ్యూహాన్ని భారత ప్రభుత్వం చేపట్టింది.

B. సుస్థిర మౌలిక సౌకర్యాలతో పాటుగా అన్నిరకాల మౌలిక సౌకర్యాలను స్థలం వద్దనే అందుబాటులో ఉంచి హరిత పారిశ్రామిక ప్రాంతాలను/ప్రదేశాలను/నోడ్సును అభివృద్ధి చేయటం ఈ పథకం యొక్క ఉద్దేశం.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది / ఏవి ఒప్పు ?

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) B మాత్రమే
(4) A మాత్రమే

40. 2021 ఏప్రిల్ – నవంబర్ మధ్యకాలంలో భారతదేశ విదేశీ వర్తకానికి సంబంధించిన అంశాలను, ఆ అంశాల విదేశీ వర్తక విలువలో జత పరచుము :

| వర్తక అంశం | విదేశీ వర్తకం విలువ (బిలియన్ అమెరికా డాలర్‌లలో సుమారుగా) |
|---|---|
| A. పెట్రోలియం ఏతర ఎగుమతులు | I. 200 |
| B. పెట్రోలియం ఏతర దిగుమతులు | II. 231 |
| C. పెట్రోలియం ఏతర రత్నాలు మరియు ఆభరణాలు కాని ఎగుమతులు | III. 285 |
| D. పెట్రోలియం ఏతర రత్నాలు మరియు ఆభరణాలు కాని దిగుమతులు | IV. 226 |

క్రింది వాటిలో నుండి ఒప్పు సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-I; B-IV; C-III; D-II
(2) A-IV; B-III; C-I; D-II
(3) A-III; B-II; C-IV; D-I
(4) A-II; B-I; C-IV; D-III

41. నార్త్ ఈస్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ పాలసీ – 2007 క్రింద, 2021 – 22 సంవత్సరంలో క్రింది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సబ్సిడీ (కోట్ల రూపాయలలో) ఆధారంగా, క్రింది రాష్ట్రాలను ఆరోహణ క్రమంలో అమర్చుము :

సమాధానం లభించలేదు

A. అరుణాచల్ ప్రదేశ్
B. మణిపూర్
C. మేఘాలయ
D. మిజోరమ్

క్రింది వాటిలో నుండి సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) C, B, A, D
(2) B, D, C, A
(3) D, A, C, B
(4) A, D, B, C

42. జాతీయ పారిశ్రామిక వర్గీకరణ రెండు అంకెల తరగతి ఆధారంగా, 2021 – 22 లో ఈ క్రింది వస్తువుల సంవత్సరిక వృద్ధి రేటును (శాతంలో) ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. ఆహార ఉత్పత్తుల తయారీ
B. రబ్బరు మరియు ప్లాస్టిక్ వస్తువుల తయారీ
C. రసాయనాలు మరియు రసాయనిక వస్తువుల తయారీ
D. విద్యుత్ పరికరాల తయారీ

క్రింది వాటిలో నుండి సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

లభించలేదు

(1) D, C, A, B
(2) A, B, D, C
(3) C, A, B, D
(4) B, C, D, A

43. కింది పథకాలను ఆపథకాలను ప్రారంభించిన/అమలు జరిపిన సంవత్సరం ఆధారంగా కాల క్రమానుసారం అమర్చుము :

A. ప్రధాన మంత్రి ఆవాస యోజన (అర్బన్) – 2015
B. ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి 2020
C. దీన దయాళ్ అంత్యోదయ యోజన – నేషనల్ రూరల్ లైవ్‌లిహుడ్స్ మిషన్ 2011
D. ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన 2014

క్రింది వాటిలో నుండి సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) D, C, B, A
(2) A, D, C, B
(3) A, C, D, B
(4) C, D, A, B



CSB IAS ACADEMY

CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**44.** కేంద్ర ప్రభుత్వం యొక్క సాయిల్ హెల్త్ కార్డు పథకానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఈ పథకాన్ని 2014 – 15 లో ప్రవేశపెట్టారు.

B. ఈ పథకం యొక్క మొదటి దశలో సుమారు 10·74 కోట్ల కార్డులు రైతులకు జారీ చేయబడ్డాయి.

C. ఈ పథకం యొక్క రెండవ దశలో సుమారుగా 12·47 కోట్ల కార్డులు రైతులకు జారీ చేయబడ్డాయి.

D. మోడల్ విలేజ్ పథకం క్రింద సుమారు 3 కోట్ల కార్డులు రైతులకు జారీ చేయబడ్డాయి.

క్రింది వాటిలో నుండి సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, C మరియు D మాత్రమే

(2) A మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే

(4) A మరియు B మాత్రమే

**45.** 'మేకిన్ ఇండియా' (భారత్‌లో తయారీ) చొరవకు సంబంధించి క్రింది వాటిలో ఏవి ఒప్పు ?

A. పెట్టుబడులకు మార్గం సుగమం చేయటం

B. ఆవిష్కరణలను పెంపొందించటం

C. భారత్‌ను తయారీ, ఆకృతి (design) మరియు ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దటం

D. అత్యంత అధునాతన మౌలిక సౌకర్యాలను కల్పించటం

క్రింది వాటిలో నుండి సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, C మరియు D

(2) B, C మరియు D మాత్రమే

(3) A మరియు B మాత్రమే

(4) C మరియు D మాత్రమే

**46.** ఎరువుల లభ్యతను పెంచి మరియు వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం క్రింది వాటిలో దేని క్రింద 'ఒక దేశం, ఒక ఎరువును' ప్రవేశ పెట్టింది ?

(1) 'ఏకతా భారత్' బ్రాండ్ నేమ్

(2) 'సమైక్య భారత్' బ్రాండ్ నేమ్

(3) 'భారత్' బ్రాండ్ నేమ్

(4) 'విశాల భారత' బ్రాండ్ నేమ్

**47.** నీతి ఆయోగ్ యొక్క వార్షిక నివేదిక 2021 – 22 ప్రకారం క్రింది వాటిలో ఏది నీతి ఆయోగ్ యొక్క రాష్ట్ర ఆరోగ్య సూచీలో ఒక భాగం (domain) కాదు ?

(1) ఉత్తమ పద్ధతులు

(2) కీలక ఇన్‌పుట్స్ / ప్రాసెసెస్

(3) ఆరోగ్య ఫలితాలు

(4) పాలన మరియు సమాచారం

**48.** 2011 భారత జనాభా గణాంకాల ప్రకారం జనాభా సాంద్రత ఎక్కువగా ఉన్న పెద్ద రాష్ట్రాలలో కింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి :

A. బిహార్ B. కేరళ

C. హర్యానా D. ఉత్తర ప్రదేశ్

E. పశ్చిమ బెంగాల్

సరైన క్రమాన్ని ఎంపిక చేయండి :

(1) A, E, B, D, C (2) A, D, E, B, C

(3) D, A, B, C, E (4) B, E, C, D, A

**49.** 2011 జనాభా లెక్కల ప్రకారం, క్రింది రాష్ట్రాలను 2011 లో ఆ రాష్ట్రాలలో పిల్లల (0 – 6 సంవత్సరాల వయస్సు) లింగ నిష్పత్తితో జతపరచుము :

| రాష్ట్రం | పిల్లల లింగనిష్పత్తి (0 – 6 సంవత్సరాల వయస్సు) |
|---|---|
| A. హర్యాణా | I. 941 |
| B. రాజస్థాన్ | II. 888 |
| C. అరుణాచల్ ప్రదేశ్ | III. 834 |
| D. ఒడిస్సా | IV. 972 |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-I; C-III; D-II

(2) A-I; B-IV; C-II; D-III

(3) A-II; B-III; C-I; D-IV

(4) A-III; B-II; C-IV; D-I

**50.** క్రింది జతలను పరిగణించుము :

| | | |
|---|---|---|
| A. ప్రధాన మంత్రి మిత్రా (MITRA) పథకం | : | రవాణా సౌకర్యాలను మెరుగు పరచడానికి సంబంధించింది |
| B. ఉద్యమి భారత స్కీమ్ | : | సూక్ష్మ, చిన్నతరహా మరియు మధ్యతరహా సంస్థలకు (MSMEs) సంబంధించింది |
| C. ర్యాంప్ (RAMP) స్కీమ్ | : | భారీ తరహా తయారీ రంగానికి సంబంధించింది |
| D. ఫేమ్ (FAME) ఇండియా ఫేజ్-II | : | ప్రజా రవాణాలో విద్యుత్ వాహనాల వాడకాన్ని పెంచటానికి సంబంధించింది |

పై జతలలో నుండి ఒప్పుగా జతపరచిన జతలను ఎంపిక చేయుము :

(1) B మరియు D మాత్రమే

(2) A మాత్రమే

(3) B మరియు C మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

CSB IAS ACADEMY

**51.** మహిళల పని గురించి కింద ఇచ్చిన ప్రకటనలను పరిగణించండి :

A. OECD నివేదిక ప్రకారం, సంరక్షణ పనిలో పురుషుల కంటే మహిళలు రెండు నుండి పది రెట్లు ఎక్కువ సమయాన్ని గడుపుతారు.

B. NSS 2019 నివేదిక ప్రకారం మహిళలు వేతనం లేని గృహ సేవలో 299 నిమిషాలు గడుపుతుండగా, పురుషులు 97 నిమిషాలు గడుపుతున్నారు.

C. గ్లోబల్ జెండర్ గ్యాప్ (2021) ప్రకారం భారత్‌లో కేవలం 22·3% మంది మహిళలు మాత్రమే లేబర్ మార్కెట్‌లో పాల్గొంటున్నారు.

D. ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్ (PMGDISHA) గ్రామీణ ప్రాంతలలోని మహిళలు ఇంటి వద్ద సంరక్షణ పనిలో ఎక్కువ సమయం గడపడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, C మరియు D మాత్రమే

(2) A, B, C మరియు D

(3) A, B మరియు C మాత్రమే

(4) A, B మరియు D మాత్రమే

**52.** బాల కార్మిక (నిషేధం మరియు నిర్మూలన) చట్టం ను, 1986 లో సిఫారసు చేసింది ఎవరు ?

(1) నర్సింహన్ కమిటి

(2) గురుపాదస్వామి కమిటి

(3) దవే కమిటి

(4) కొఠారి కమిషన్

**53.** ట్రాన్స్ జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్ 2019 ప్రకారం ఈ క్రిందివారిలో ఎవరు ట్రాన్స్‌జెండర్ పర్సన్ గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేయవచ్చు :

(1) జిల్లా మేజిస్ట్రేట్

(2) ఎన్నికైన గ్రామ సర్పంచ్ లేదా మున్సిపాలిటీ పరిధిలో చైర్‌పర్సన్

(3) ఏరియా ఆసుపత్రి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్

(4) ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్

**54.** ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసేబ్ల్డ్ చిల్డ్రన్ (IEDC) పథకాన్ని ఏ సంవత్సరం ప్రారంభించారు

(1) 1984

(2) 1994

(3) 1970

(4) 1974

**55.** జెండర్ (లింగ) సమానత్వం దేనికి దోహదం చేస్తుంది :

A. శాంతియుత మరియు స్థితిస్థాపకత సమాజాలను సాధించడం

B. సుస్థిర అభివృద్ధి

C. ఆర్థిక వృద్ధి

D. మహిళా ఆధిపత్యం

పై వాటిలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు D మాత్రమే

(2) A, B, C మరియు D

(3) A, B మరియు C మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

**56.** మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధిని నిషేధించడం మరియు వారి పునరుద్ధరణ చట్టం, 2013 లోని క్లాజ్ 9 ఈ విధంగా పేర్కొంది

(1) క్లాజ్ 7 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

(2) క్లాజ్ 8 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

(3) క్లాజ్ 5 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయిల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

(4) క్లాజ్ 6 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

57. జత పర్చుము :

| సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDG లు) | | లక్ష్యాలు |
|---|---|---|
| A. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 2·2 | I. | ప్రపంచ ప్రసూతి మరణాల నిష్పత్తిని ప్రతి 1,00,000 సజీవ జననాలకు 70 కంటే తక్కువకు తగ్గించడం |
| B. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3·1 | II. | లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ సేవలకు సార్వత్రిక ప్రాప్యతను నిర్ధారించడం |
| C. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3·3 | III. | అన్ని రకాల పోషకాహార లోపాలకు స్వస్తి |
| D. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3·7 | IV. | ఎయిడ్స్, క్షయ, మలేరియా మరియు నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల అంటువ్యాధులను అంతం చేయడం. |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-I; C-II; D-IV
(2) A-III; B-IV; C-I; D-II
(3) A-II; B-I; C-IV; D-III
(4) A-III; B-I; C-IV; D-II

58. గిరిజన ఉపప్రణాళికపై కింది ప్రకటనలను పరిగణించండి :

A. గిరిజన ఉపప్రణాళిక 1974 – 75 లో అమలులోనికి వచ్చింది.

B. ప్రణాళిక మరియు ప్రణాళికేతరాలు విలీనమైన తర్వాత గిరిజన ఉపప్రణాళికను గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ షెడ్యూల్డ్ తెగల కాంపోనెంట్ (STC) భాగంగా మార్చారు.

C. రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రాష్ట్ర ప్రణాళికకు సంబంధించి రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల జనాభా (సెన్సస్ 2011) నిష్పత్తిలో గిరిజన ఉపప్రణాళిక నిధులను కేటాయించాలి.

D. 2018 – 19 ఆర్థిక సంవత్సరంలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు షెడ్యూల్డ్ తెగ కాంపోనెంట్ ప్లాన్ పర్యవేక్షణ ఇవ్వబడింది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, C మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A, B మరియు C మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

59. కింది జతలను పరిగణించండి :

| | | |
|---|---|---|
| A. హరిత విప్లవ పితామహుడు | : | యం.ఎస్. విశ్వనాథన్ |
| B. భారతదేశ మిసైల్ మ్యాన్ | : | ఎ.పి.జె. అబ్దుల్ కలాం |
| C. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయురాలు | : | సునీతా విలియమ్స్ |
| D. మొదటి భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం | : | APPLE |

తప్పుగా ఉన్న జతల ఎంచుకోండి :

(1) A, B మరియు C
(2) B, C మరియు D
(3) A, B మరియు D
(4) A, C మరియు D

60. కింది వాటిని జతపరచండి :

| నూతన సాంకేతిక వరవడి (అభివృద్ధి) | | ఉదాహరణ |
|---|---|---|
| A. కృత్రిమ మేధ (AI) ఆధారిత మానవ రూపం | I. | వర్చువల్ రియాలిటీ |
| B. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ | II. | డ్రోన్ |
| C. మానవ రహిత వాయుశకటం | III. | టెక్స్ట్-టు-స్పీచ్ |
| D. స్మార్ట్‌ఫోన్‌ని ఉపయోగించి గృహోపకరణాల వినియోగం | IV. | ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ |
| | V. | సోఫియా |

సరైన జవాబును ఎంచుకోండి :

(1) A-V; B-III; C-II; D-IV
(2) A-II; B-IV; C-V; D-III
(3) A-V; B-IV; C-I; D-II
(4) A-II; B-III; C-V; D-I

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

61. కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. జీవులలో అంతర్గతంగా లయబద్ధంగా దాదాపు 24 గంటల వ్యవధిలో వచ్చే మార్పులను సర్కేడియన్ లయ అంటారు.

B. జీవ గడియారము సర్కేడియన్ లయను నియంత్రిస్తుంది.

C. మానవునిలో నిద్ర దశ, మేల్కొన్న దశ సర్కేడియన్ లయలో భాగంగా జరుగుతాయి.

D. మానవ హృదయ స్పందన సర్కేడియన్‌లను (రిథమ్) కు ఒక ఉదాహరణ.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) B, C మరియు D మాత్రమే

(2) A, B మరియు C మాత్రమే

(3) A, B మరియు D మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

62. కింది వాటిని వాటిలో ఉపయోగించిన సంబంధిత సూక్ష్మ పదార్థంతో సరిపోల్చండి :

| | |
|---|---|
| A. సన్‌స్క్రీన్ లోషన్ | I. నానో సిల్వర్ |
| B. టెక్స్‌టైల్స్ | II. క్వాంటం డాట్స్ |
| C. ఆప్టో ఎలక్ట్రానిక్స్ | III. టైటానియం ఆక్సైడ్ |
| D. హై–డెఫినెషన్ టెలివిజన్లు | IV. జింక్ సెలీనైడ్ |
| | V. లిథియం ఆక్సైడ్ |

సరైన జవాబును ఎంచుకోండి :

(1) A-II; B-III; C-IV; D-V

(2) A-I; B-IV; C-III; D-II

(3) A-III; B-I; C-II; D-IV

(4) A-IV; B-II; C-III; D-V

63. కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. సేంద్రీయ (అకార్బన్) ఎరువులు, పురుగు మందులను, తగుమోతాదులో ఉపయోగించడం వలన పంట ఉత్పత్తి పెరుగుతుంది.

B. పురుగుల మందులు లక్ష్యంకాని జీవులకు విషపూరితము.

C. అధిక ఎరువుల రెసిడ్యూతో కూడిన నీరు సరస్సులకు చేరితే యుట్రోఫికేషన్‌కు దారి తీస్తుంది.

D. హానికర రసాయనాల బయోమ్యాగ్నిఫికేషన్ మానవ ఆరోగ్యానికి హానికలిగిస్తాయి.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు D మాత్రమే

(2) A, B, C మరియు D

(3) A, B మరియు C మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

64. కింది జతలను పరిగణించండి :

| | | |
|---|---|---|
| A. ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్ | : | పార్టిక్యులేట్ మ్యాటర్ |
| B. ఉత్ప్రేరక కన్వర్టర్ | : | కార్బన్ మోనాక్సైడ్ మరియు నైట్రోజను ఆక్సైడ్ |
| C. బెంగాల్ టెర్రర్ | : | వాటర్ హైసింత్ (ఐకోర్నియా క్రాసిప్స్) |
| D. బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (BOD) | : | కలుషిత నీరు |

సరిగ్గా సరిపోలిన జత గుర్తించండి :

(1) A, C మరియు D మాత్రమే

(2) A, B, C మరియు D

(3) A మరియు B మాత్రమే

(4) A మరియు C మాత్రమే

65. కింది స్టేట్‌మెంట్‌లను పరిగణించండి :

A. భారతదేశం పోఖ్రాన్‌లో అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందున ప్రతి సంవత్సరం మే 11 న జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని జరుపుకుంటారు.

B. అగ్ని-III అనేది భారతదేశం యొక్క తాజా దీర్ఘ శ్రేణి ఉపరితలం నుండి ఉపరితల అణు సామర్థ్యం గల బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ. దీనిని 2018 లో విజయవంతంగా పరీక్షించారు.

C. చంద్రుని స్థలాకృతి, స్వరూప నిర్మాణం, ఖనిజ శాస్త్రం మరియు వాతావరణాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో మంగళయాన్‌ను 5 నవంబర్, 2013 న ప్రయోగించారు.

D. మొట్ట మొదటి భారతీయ ఉపగ్రహం ఆర్యభట్టను ప్రయోగించినప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్‌గా యు.ఆర్. రావు ఉన్నారు.

తప్పు స్టేట్‌మెంట్లను గుర్తించండి :

(1) A, C మరియు D

(2) A, B మరియు D

(3) A మరియు D

(4) B మరియు C

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

CSB IAS ACADEMY

**66.** మానవుని దేహ ఉష్ణోగ్రతను నియంత్రించునది :

(1) చిన్నమెదడు
(2) కండరములు
(3) హైపోథాలమస్
(4) చర్మము

**67.** వాహనములలోని ఎయిర్ బ్యాగులలో ఏ రసాయనము ప్రమాద సమయంలో నైట్రోజన్ విడుదల చేసి బెలూనులు విచ్చుకొనునట్లు చేయును ?

(1) సిల్వర్ నైట్రేట్
(2) పొటాషియం నైట్రేట్
(3) సోడియం అజైడ్
(4) సోడియం నైట్రైట్

**68.** ఆకాష్ క్షిపణి అభివృద్ధి మరియు ఉత్పత్తి చేసినది

(1) ఐ.ఎస్.ఆర్.ఓ. (ఇస్రో) మరియు డి.ఇ.ఆర్.ఎల్.
(2) రష్యా మరియు డి.ఇ.ఆర్.ఎల్.
(3) డి.ఆర్.డి.ఓ. మరియు బి.డి.ఎల్.
(4) ఎస్.ఎఫ్.సి. మరియు బి.ఎ.ఆర్.సి.

**69.** 2022 సం.నికి గాను నోబెల్ బహుమతి గ్రహీతలు, వారి పనిని జతచేయండి :

A. అలెస్ బియాలాట్స్కి : నానో పదార్థాలు, వాటి అనువర్తనాలు

B. స్వాంటె పాబో : అంతరించి పోయిన హోమినిన్ల జీనోము మరియు మానవ పరిణామం

C. అలెన్ యాస్పెక్ట్, జాన్ ఎఫ్ క్లాసర్, యాంటొన్ జీలింగర్ : ఫోటాన్ల క్వాంటం ఎంటాంగిల్‌మెంట్, సమాచార శాస్త్రము మరియు క్రిప్టోగ్రఫీ

D. కరోలిన్ ఆర్ బర్టోజ్జి, మోర్టెన్ మెల్డాల్, కె. బారీ షార్ప్లెస్ : క్లిక్ రసాయన శాస్త్రం, బయో ఆర్థోగోనల్ రసాయన శాస్త్రం

సరైన జత/జతలను ఎంపిక చేయుము :

(1) A, B మరియు C మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) A మాత్రమే
(4) D మాత్రమే

**70.** సెమి కండక్టర్ క్రిస్టల్ (స్ఫటికం) పై ఇంటిగ్రేటెడ్ చిప్సు ఉత్పత్తి చేసే పద్ధతి :

(1) టోమోగ్రఫీ
(2) క్రిప్టోగ్రఫీ
(3) ఎంబెడింగ్
(4) ఫోటోలిథోగ్రఫీ

**71.** వేప చెట్టులో డైబ్యాక్ వ్యాధికి కారణము :

(1) శిలీంధ్రము
(2) శైవలాలు
(3) ఇనుము లోపము
(4) వైరస్

**72.** కింది వాటిని పరిగణించండి :

A. గగన్‌యాన్ : సైన్సు టెక్నాలజి అభివృద్ధి కోసమై ఇస్రో ముగ్గురు 'గగన్ నాట్' లతో 2023 లో ఏడు రోజుల గగన యాత్రకు ప్రణాళిక చేస్తున్నది.

B. వ్యోమ్మిత్ర : 'గగన్ నాట్' లతో పాటు పంపబడే మానవ రూప రోబో పర్యావరణ సమాచారాన్ని నిర్వహిస్తుంది.

పై ఏవి సరైనది/వి ?

(1) A మరియు B లు రెండూ
(2) A మరియు B లు రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

**73.** కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. బి.ఓ.డి. (BOD) అనేది నీటిలోని సూక్ష్మ జీవులు వినియోగించే ఆక్సిజన్ మోతాదుకు సూచిక మరియు ఇది నీటి కాలుష్య స్థాయిని సూచిస్తుంది.

B. త్రాగు నీటిలో బి.ఓ.డి. (BOD) స్థాయి 1 – 2 పి.పి.యం. ల మధ్య ఉండవచ్చును.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B లు రెండూ
(2) A మరియు B లు రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

**74.** కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. అణు విద్యుత్ కేంద్రాలలో ఉష్ణమును ఉత్పత్తి చేసి టర్బైన్లను నడపడానికి అణు ఇంధనము వాడబడుతుంది.

B. భారత దేశంలో థోరియం అణు ఇంధనముగా వాడబడుతోంది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**75.** క్రింది వాటిని జతచేయండి :

A. కాల్షిఫెరోల్ — I. బెరిబెరి
B. థయమైన్ — II. రికెట్స్
C. సయనోకోబాలమీన్ — III. స్కర్వీ
D. ఆస్కార్బిక్ ఆమ్లము — IV. పెరినీసియస్ రక్తహీనత
V. గాయిటర్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-I; C-III; D-II
(2) A-V; B-III; C-I; D-IV
(3) A-II; B-I; C-IV; D-III
(4) A-II; B-IV; C-III; D-V

**76.** మానవునిలో మూత్రం ఏర్పడడానికి సంబంధించి కింది వాటిని క్రమానుగతిలో అమర్చండి :

A. కేంద్రీకృత మూత్రం ఏర్పడడం
B. గొట్టపు పునఃశోషణం
C. గ్లోమెరులర్ వడపోత
D. గొట్టపు స్రావం

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) B, A, D, C
(2) A, D, B, C
(3) A, C, B, D
(4) C, B, D, A

**77.** లోతు నుండి ఉపరితలం వరకు భూమి యొక్క భౌగోళిక కూర్పు క్రమం :

(1) ఔటర్ కోర్ → ఇన్నర్ కోర్ → క్రస్ట్ → మాంటిల్
(2) ఇన్నర్ కోర్ → ఔటర్ కోర్ → మాంటిల్ → క్రస్ట్
(3) క్రస్ట్ → మాంటిల్ → ఇన్నర్ కోర్ → ఔటర్ కోర్
(4) మాంటిల్ → క్రస్ట్ → ఇన్నర్ కోర్ → ఔటర్ కోర్

**78.** క్రింది వాటిని జతచేయండి :

A. మలేరియా — I. ప్లాస్మోడియం
B. ఎలిఫెంటియాసిస్ — II. ఫైలేరియా
C. టైఫాయిడ్ — III. క్లాస్ట్రిడియం
D. టెటానస్ — IV. ఉఖరేరియా
V. సాల్మొనెల్లా

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-I; B-IV; C-III; D-II
(2) A-I; B-IV; C-V; D-III
(3) A-I; B-II; C-III; D-V
(4) A-I; B-III; C-V; D-IV

**79.** సాల్హౌటువోనువో క్రూసె గురించి కింది వాటిలో సరైనవి ఏది/ఏవి ?

A. 60 మంది సభ్యులున్న నాగాలాండ్ అసెంబ్లీకి ఎన్నికైన తొలి మహిళలలో అమె ఒకరు.
B. నాగాలాండ్ తొలి మహిళా మంత్రిగా ఆమె ప్రమాణ స్వీకారం చేశారు.
C. ఆమెకు విద్యా మంత్రిత్వ శాఖను కేటాయించారు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A, B మరియు C
(4) A మరియు B మాత్రమే

**80.** కేరళ షిప్పింగ్ మరియు ఇన్‌లాండ్ నావిగేషన్ కార్పోరేషన్ (KSINC) ఏప్రిల్ 2023 లో రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సాహించడం కోసం మొదట సౌరశక్తితో నడిచే, డబుల్-డెక్, హైబ్రీడ్ బోటును ప్రవేశపెట్టింది. ఆ పడవ పేరు ఏమిటి ?

(1) సూర్య నక్షత్ర
(2) సూర్యోదయం
(3) సూర్య రథం
(4) సూర్యాంష్

**81.** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ మరియు అడ్వెంచర్ స్పోర్ట్స్ (NIMAS) బృందంచే జనవరి నుండి మార్చి 2023 వరకు 'సిక్స్-నేషన్ సైక్లింగ్ ఎక్స్‌పెడిషన్ 2023' నిర్వహించినారు. ఈ సైక్లింగ్ యాత్రలో కింది ఏ దేశాలు భాగంగా ఉండినాయి ?

A. వియత్నాం
B. బంగ్లాదేశ్
C. కంబోడియా
D. థాయిలాండ్
E. శ్రీలంక

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, C, D మరియు E మాత్రమే
(2) A, B, C మరియు E మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

**82.** నిసార్ (NISAR) గురించి కింది వ్యాఖ్యలలో సరైనవి ఏవి ?

A. ఇది నాస మరియు ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఒక భూ పరిశీలన ఉపగ్రహం.
B. ఎనిమిదేళ్ళ క్రితం 2014 లో నాసా మరియు ఇస్రో కలిపి దీనిని రూపొందించడానికి తలపెట్టినాయి.
C. 2024 జనవరిలో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి దీనిని ప్రయోగించాలని అనుకున్నారు.
D. ఇది హై ఎర్త్ ఆర్బిట్ (HEO) అబ్జర్వేటరి, ఇది కనీసం పదేళ్ళపాటు పనిచేస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D
(2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే



CSB IAS ACADEMY

CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**83.** బ్రిక్స్ (BRICS) ఏర్పాటు చేసిన బహుపాక్షిక ఆర్థిక సంస్థ అయిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (NDB) కి అధిపతిగా 2023 లో కింది వారిలో ఎవరు ఎన్నికయ్యారు ?

(1) ఆంటోన్ జెర్మనోవిచ్ సిలువనోవ్, రష్యా మాజీ ఆర్థిక మంత్రి

(2) జోహన్నెస్ గెర్హార్డస్ స్ట్రైడమ్, దక్షిణ ఆఫ్రికా మాజీ ప్రధాన మంత్రి

(3) బ్రెజిల్ మాజీ అధ్యక్షురాలు దిల్మా రౌసెఫ్

(4) చైనా మాజీ ఆర్థిక మంత్రి లియూ కున్

**84.** 'ఒల్కిలువోటో-3' రియాక్టర్ గురించి కింది వాటిలో సరైనవి ఏవి ?

A. ఇది ఐరోపాలోని అత్యంత శక్తివంతమైన అణు రియాక్టర్.

B. ఇది ఫ్రాన్స్‌కు చెందిన అరేవా, జర్మనీకి చెందిన సీమెన్స్‌ల ఉమ్మడి వెంచర్‌గా అభివృద్ధి చేయబడింది.

C. ఒల్కిలువోటు-3 నిర్మాణం 2005 లో ప్రారంభమై, అసలు ప్రణాళిక నుండి 14 సంవత్సరాల ఆలస్యం తర్వాత ఇప్పుడు సిద్ధంగా వుంది.

D. యూరోపియన్ దేశాలు రష్యా నుండి చమురు, గ్యాస్, ఇతర విద్యుత్ సరఫరాలను నిలిపివేసిన తరుణంలో ఇంధన భద్రతను సాధించడానికి బెల్జియంకు ఇది సహాయ పడుతుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D

(2) B, C మరియు D మాత్రమే

(3) A మరియు B మాత్రమే

(4) A, B మరియు C మాత్రమే

**85.** కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. మునుపు మార్బర్గ్ హెమరేజిక్ ఫీవర్ అని పిలిచే మార్బర్గ్ వైరస్ వ్యాధి (MVD) WHO ప్రకారం, తీవ్రమైనది, తరచుగా ప్రాణాంతక రక్తస్రావ జ్వరానికు దారితీస్తుంది.

B. టాంజానియా ప్రభుత్వం తన వాయువ్య కగేరా ప్రాంతంలో మార్చి 2023 లో MVD వ్యాప్తిని నివేదించింది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**86.** PM మిత్రా మెగా టెక్స్‌టైల్ పార్కులను ఈ కింది రాష్ట్రాలలో ఏర్పాటు చేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది :

A. తమిళ నాడు B. గుజరాత్

C. త్రిపుర D. తెలంగాణా

సరైన జవాబును ఎంచుకొనుము :

(1) A, C మరియు D మాత్రమే

(2) A, B మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే

(4) A, B, C మరియు D

**87.** వరల్డ్ సమ్మిట్ ఆన్ ది ఇన్ఫర్మేషన్ సొసైటి (WSIS) బహుమతులు 2023 ను గెలుచుకున్నది ఈ కింది వాటిలో ఏది ?

(1) ఇండియాఆన్‌లైన్ – ఇది ఆన్‌లైన్ ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని సులభతరం చేస్తుంది

(2) ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ – ఇది స్టార్టప్‌లకు ఆన్‌లైన్ పెట్టుబడులను సులభతరం చేస్తుంది

(3) ఆడిట్ఆన్‌లైన్ – ఇది పంచాయతీ రాజ్ సంస్థలలో ఆన్‌లైన్ ఆడిట్లను సులభతరం చేస్తుంది

(4) ఇండియాఆడిట్ – ఇది GST విభాగాలలో ఆన్‌లైన్ ఆడిట్లను సులభతరం చేస్తుంది

**88.** ఆస్కార్ అవార్డ్ 2023 బహుమతిని గెలుచుకున్న 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ గురించి ఈ కింది వ్యాఖ్యలు పరిగణించండి :

A. ఈ డాక్యుమెంటరీ బొమ్మన్, బెల్లీ అనే స్థానిక జంట ఒక అనాథ పిల్ల ఏనుగును సంరక్షిస్తున్న కథను చెబుతుంది.

B. ఈ డాక్యుమెంటరీని కర్ణాటకలోని కొడగులో గల నాగరహోల్ నేషనల్ పార్కులో చిత్రీకరించారు.

పై ప్రకటనలు ఏవి సరైనవి/ది ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**89.** పాల కల్తీని 30 సెకన్లలో గుర్తించేందుకు పాకెట్-ఫ్రెండ్లీ పరికరాన్ని అభివృద్ధి చేసిన పరిశోధనా సంస్థ ఏది ?

(1) నేషనల్ డైరీ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (NDRI), కర్నాల్, హర్యానా

(2) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరీ సైన్స్ మరియు టెక్నాలజీ (NIDST), లుధియానా, పంజాబ్

(3) IIT మద్రాస్

(4) IICT హైదరాబాద్



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**90.** నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (NOTTO) ప్రకారం మరణించిన దాతలనుండి సేకరించిన అవయవ మార్పిడిలో కింది రాష్ట్రాలు 2022 లో మొదటి నాలుగు స్థానాలలో నిలిచినాయి. వీటిని అవరోహణ క్రమంలో అమర్చండి :

A. తమిళ నాడు
B. మహారాష్ట్ర
C. తెలంగాణా
D. కర్ణాటక

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) C, D, B, A
(2) D, B, C, A
(3) B, C, A, D
(4) C, A, B, D

**91.** భారత దేశం G-20 ప్రెసిడెన్సీలో స్టార్టప్20 ఎంగేజ్‌మెంట్ గ్రూప్ రెండవ సమావేశం మార్చి 2023 లో గాంగ్‌టాక్‌లో జరిగింది. దీనికి సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. మార్గదర్శకత్వం, మార్కెట్ యాక్సెస్, నిధులు, స్టార్టప్‌లకు కీలకమైన అంశాలుగా గుర్తించబడ్డాయి.

B. G-20 దేశాలలో నిధులు, విజ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి సింగిల్ విండో ప్లాట్ ఫారమ్ ఆవశ్యకత హైలైట్ చేయబడింది.

C. చైనా చొరవతో షాంఘైలో, ఉమ్మడి స్టార్టప్20 ని స్థాపించాలని నిర్ణయం తీసుకున్నారు.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A, B మరియు C
(2) A మరియు C మాత్రమే
(3) A మాత్రమే
(4) A మరియు B మాత్రమే

**92.** 2022 – 23 లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) పనితీరుకు సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. గత ఆర్థిక సంవత్సరం కంటే ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేసింది.

B. దాని స్వంత థర్మల్ పవర్ స్టేషన్ కోసం అంతర్గత వినియోగం కారణంగా గత ఆర్థిక సంవత్సరం కంటే కొంచెం తక్కువ బొగ్గును రవాణా చేసింది.

C. బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్, భూగర్భ గనులు, ఎక్కువ భాగం 100% లక్ష్యాలను సాధించాయి.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు C మాత్రమే
(2) C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C

**93.** జనవరి 2023 లో విడుదలైన RBI వర్కింగ్ పేపర్ "భారత దేశంలో మార్కెట్ రుణాలపై రాష్ట్రాల ఆర్థిక పనితీరు మరియు దిగుబడి వ్యాప్తి", నకు సంబంధించి ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. 2014 – 15 నుంచి 2018 – 19 వరకు తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) కి సగటు అప్పు 16·1 శాతంగా వుంది.

B. మొత్తం రెవెన్యూ రాబడుల్లో రాష్ట్ర సొంత ఆదాయ రాబడి శాతం వేగంగా క్షీణిస్తున్నది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

**94.** రాష్ట్ర రవాణా శాఖ మార్చి 2023 గణాంకాల ప్రకారం, తెలంగాణాలో 1·53 కోట్ల వాహనాలు ఉన్నాయి. కింది వాహనాలను వాటి సంఖ్య ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి :

A. ఆటో రిక్షాలు
B. మోటారు కార్లు
C. గూడ్స్ క్యారేజ వాహనాలు
D. ట్రాక్టర్లు మరియు ట్రైలర్లు

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) A, B, D, C
(2) A, C, D, B
(3) D, A, B, C
(4) B, D, A, C

**95.** 2021 – 22 సంవత్సరానికి పంచాయితీలకు సంబంధించి 2023 లో ఇవ్వబడిన 46 జాతీయ పంచాయతీ అవార్డులలో తెలంగాణా రాష్ట్రం 13 అవార్డులను గెలుచుకున్నది. ఈ కింది గ్రామాలను వాటి అవార్డు వర్గంతో జతపరచండి :

| గ్రామం మరియు జిల్లా | అవార్డు వర్గం |
|---|---|
| A. గౌతంపూర్, భద్రాద్రి – కొత్తగూడెం | I. నీటి సుస్థిరత పంచాయతి |
| B. నెల్లుట్ల, జనగామ | II. మహిళా స్నేహపూర్వక పంచాయతి |
| C. కొంగట్‌పల్లి, మహబూబ్‌నగర్ | III. ఆరోగ్యవంతమైన పంచాయతి |
| D. ఏపూర్, సూర్యాపేట | IV. క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతి |
| | V. సామాజిక భద్రత కలిగిన పంచాయతి |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-II; C-I; D-III
(2) A-V; B-II; C-I; D-III
(3) A-II; B-III; C-IV; D-I
(4) A-III; B-I; C-V; D-II



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**96.** వరల్డ్ హ్యాపినెస్ రిపోర్ట్ (WHR), 2023 లో వాటి ర్యాంకుల ఆధారంగా ఈ కింది దేశాలను జతచేయండి :

| దేశం | | ర్యాంక్ |
|---|---|---|
| A. ఐస్‌లాండ్ | I. | మొదటి ర్యాంక్ |
| B. ఇజ్రాయెల్ | II. | రెండవ ర్యాంక్ |
| C. ఫిన్లాండ్ | III. | మూడవ ర్యాంక్ |
| D. డెన్మార్క్ | IV. | నాల్గవ ర్యాంక్ |
| | V. | ఐదవ ర్యాంక్ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-II; B-III; C-I; D-IV

(2) A-III; B-IV; C-I; D-II

(3) A-IV; B-II; C-III; D-V

(4) A-II; B-I; C-IV; D-V

**97.** కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాల కోసం బ్యాటరీలో కీలకమైన లిథియం పెద్ద నిక్షేపాన్ని కనుగొన్నట్లు ఇరాక్ మార్చి 2023 లో ప్రకటించింది.

B. 2022 లో ప్రచురించబడిన యునైటెడ్ స్టేట్స్ జియలాజికల్ సర్వే (USGS) నివేదిక ప్రకారం, ఆస్ట్రేలియా, చిలీ, అర్జెంటీనా మరియు చైనా ప్రధాన ఉత్పత్తి దారులుగా ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 89 మిలియన్ టన్నుల లిథియం గుర్తించ బడింది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**98.** మార్చి 2023 లో నేపాల్‌లోని ఖట్మాండులో ఐక్యరాజ్యసమితి ఒక ప్రాంతీయ కార్యశాలను నిర్వహించింది. ఈ కార్యశాల థీమ్ ఏమిటి ?

(1) ఇకోటూరిజం ఇన్ ఆసియా పసిఫిక్ : ప్రమోటింగ్ సస్టేనబుల్ టూరిజం

(2) సస్టేనబుల్ టూరిజం ఇన్ ఆసియా అండ్ ది పసిఫిక్ : ప్రమోటింగ్ హెల్తీ ప్రాక్టీసెస్

(3) ఇంటర్ నేషనల్ టూరిజం : బూస్టింగ్ ఎకానమీస్ ఆఫ్ ఆసియా పసిఫిక్

(4) మెజరింగ్ టూరిజం : బెటర్ డాటా ఫర్ బెటర్ టూరిజం ఇన్ ఆసియా అండ్ ది పసిఫిక్

**99.** కింది వానిలో ఏది భౌగోళిక ప్రమాదం కాదు ?

(1) సునామి (2) అగ్నిపర్వత విస్ఫోటం

(3) గని అగ్ని (4) ఉష్ణమండల చక్రవాతం

**100.** కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. జాతీయ విపత్తు యాజమాన్య చట్టం 2005 లో చేయబడింది.

B. జాతీయ విపత్తు యాజమాన్య అధికార సంస్థ (NDMA) ఛైర్మెన్‌గా ప్రధాన మంత్రి ఉంటారు.

C. రాష్ట్ర విపత్తు యాజమాన్య అధికార సంస్థ (SDMA) ఛైర్మెన్‌గా ముఖ్య మంత్రి ఉంటారు.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C

(3) A మాత్రమే (4) B మాత్రమే

**101.** 2005 సం. లో ఈ కింది మూడు ముఖ్యమైన ప్రపంచ సంఘటనలు జరిగాయి :

A. వాతావరణ మార్పు పై పారిస్ ఒప్పందం, పారిస్

B. అభివృద్ధి పెట్టుబడి పై మూడవ అంతర్జాతీయ సమావేశం, అడిస్ అబాబా

C. సుస్థిర అభివృద్ధి చర్చనీయాంశ పట్టికపై అంగీకారం, న్యూయార్క్

జరిగిన సమయాన్ని బట్టి సరైన క్రమాన్ని ఎంచుకోండి :

(1) B, C, A (2) C, A, B

(3) A, B, C (4) B, A, C

**102.** కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రత 2011 – 2020 దశాబ్దంలో 1850 – 1900 కంటే 1·09°C (0·95°C – 1·20°C) ఎక్కువగా వుంది.

B. ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదల మహాసముద్రాల పై 0·88°C [0·68°C – 1·01°C] కంటే భూభాగం 1·59°C [1·34°C – 1·83°C] పై ఎక్కువగా ఉంది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**103.** వాయు కాలుష్యం నేపథ్యంలో, భారత దేశంలోని నగరాలను 2022 కు గాను అవరోహణ క్రమంలో పెట్టండి :

A. భివాడి B. కొత్త ఢిల్లీ

C. దర్భంగా D. ఘజియాబాద్

సరైన క్రమము ఎంచుకోండి :

(1) కొత్త ఢిల్లీ – భివాడి – దర్భంగా – ఘజియాబాద్

(2) భివాడి – దర్భంగా – కొత్త ఢిల్లీ – ఘజియాబాద్

(3) ఘజియాబాద్ – దర్భంగా – కొత్త ఢిల్లీ – భివాడి

(4) దర్భంగా – ఘజియాబాద్ – భివాడి – కొత్త ఢిల్లీ



CSB IAS ACADEMY

CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

CSB IAS ACADEMY

**104.** కింది సంఘటనలను వాటి కాలక్రమం అనుసారం–ముందు జరిగిన వాటి నుండి తాజాగా జరిగిన వాటి వరకు – ఏర్పరచండి :

A. రియో పృథ్వీ శిఖర సదస్సు (1992)
B. సెండాయ్ ఫ్రేమ్‌వర్క్ క్రియ (2015)
C. హ్యోగో ఫ్రేమ్‌వర్క్ క్రియ (2005)
D. యోకోహామ వ్యూహం (1995)

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) C, D, A, B
(2) A, D, C, B
(3) A, B, C, D
(4) B, C, D, A

**105.** కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. భుజ్, గుజరాత్‌లో ప్రాణాంతక భూకంపం సంభవించింది.
B. 20,000 వేలకు పైగా ప్రజలు ఈ భూకంపంలో ప్రాణాలు కోల్పోయారు.
C. ఈ భూకంపం 2001 సం. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సంభవవించింది.
D. భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారికై భుజ్‌లో ఏర్పాటు చేసిన 'స్మృతి వన్ జ్ఞానపచిహ్నాన్ని' ప్రధాన మంత్రి ఆగష్టు 2022 న ప్రారంభించారు.

పై ప్రకటనలు ఏవి సరైనవి ?

(1) B మరియు D మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

**106.** ప్రపంచ భూతాపం పెరుగుదల నేపథ్యంలో ఈ కింది వాటిని జత చేయండి :

| ప్రభావం | దేశం / ప్రాంతం |
|---|---|
| A. అడవులు తగల బడడం | I. అంటార్కిటికా |
| B. మిడతల దండు | II. ఆర్కిటిక్ |
| C. వడగాడ్పు | III. ఆఫ్రికా – మధ్య తూర్పు |
| D. శాశ్వత మంచు గడ్డ కరుగుదల | IV. ఆస్ట్రేలియా – అమెరికా |

సరైన జవాబును ఎంచుకోండి :

(1) A-III; B-IV; C-I; D-II
(2) A-III; B-IV; C-II; D-I
(3) A-IV; B-III; C-I; D-II
(4) A-I; B-IV; C-III; D-II

**107.** తెలంగాణ రాష్ట్రంలోని (2020 – 21) ఆయా జిల్లాల మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో, ఆటవీ ప్రాంతంలో అత్యధిక శాతం వాటా కలిగిన మొదటి మూడు జిల్లాలను గుర్తించండి.

(1) ములుగు, కుమురం భీమ్ ఆసిఫాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం
(2) భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీమ్ అసిఫాబాద్ మరియు అదిలాబాద్
(3) ములుగు, జయశంకర్ భుపాలపల్లి మరియు కుమురం భీమ్ ఆసిఫాబాద్
(4) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం మరియు కుమురం భీమ్ ఆసిఫాబాద్

**108.** 2011 జనాభా లెక్కల ప్రకారం, నూతనంగా ఏర్పడిన కింది జిల్లాల్లో 40% శాతం కంటే ఎక్కువ పట్టణ జనాభా ఉన్న జిల్లా ఏది ?

(1) పెద్దపల్లి
(2) మంచిర్యాల్
(3) వరంగల్
(4) సంగారెడ్డి

**109.** తెలంగాణ ఐ. టీ. పరిశ్రమకు సంబంధించిన కింది ప్రకటలను పరిగణించండి :

A. 2014 – 15 లో తెలంగాణ నుంచి ఐ. టీ. ఎగుమతులు ₹ 66,276 కోట్లు, దాదాపు మూడు రేట్లు పెరిగి 2021 – 22 నాటికి ₹ 1,83,569 కోట్లు.
B. గ్రోత్ ఇన్ డైవర్సిటీ విధానం ద్వారా, హైదరాబాద్ పశ్చిమ ప్రాంతం దాటి తమ ఐ. టీ. యూనిట్లను విస్తరించే లేదా స్థాపించే కంపెనీలను ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తుంది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**110.** 'జయిడర్ జీ' నెదర్లాండ్స్‌లోని జల భాగం నుండి తిరిగి పొందబడిన లోతట్టు ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన :

(1) కాన్యన్లు

(2) గీజర్లు

(3) పోల్డర్లు

(4) డైక్స్

**111.** దక్షిణ తెలంగాణ ఆగ్రో-క్లైమాటిక్ జోన్‌కు సంబంధించిన కింది ప్రకటనలను పరిగణించండి :

A. మేడ్చల్-మల్కాజిగిరి, వనపర్తి, రంగారెడ్డి మరియు వికారాబాద్ జిల్లాలు ఈ జోన్ పరిధిలోకి వస్తాయి.

B. వార్షిక వర్షపాతం (జూన్ నుండి మే వరకు) 610 నుండి 850 మి.మీ. వరకు ఉంటుంది. వేసవిలో కనిష్ఠ మరియు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 32°C – 38°C మధ్య ఉంటాయి.

C. ఈ జోన్‌లో ప్రధానంగా ఒండ్రు నేలలు ఉన్నాయి.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A మరియు C మాత్రమే

(2) A, B మరియు C

(3) A మరియు B మాత్రమే

(4) B మరియు C మాత్రమే

**112.** కింది ఆధునిక భారతీయ భాషలు (కుటుంబం) మరియు రాష్ట్రాలను/కే.ప్రా. సరిపోల్చండి :

| భాషలు (కుటుంబం) | రాష్ట్ర/కే.ప్రా. |
|---|---|
| A. ఆస్ట్రిక్ | I. మేఘాలయ |
| B. ద్రావిడ | II. కేరళ |
| C. చైనా-టిబెటన్ | III. అరుణాచల్ ప్రదేశ్ |
| D. ఇండో-యూరోపియన్ | IV. జమ్మూ మరియు కాశ్మీర్ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-I; C-II; D-III

(2) A-I; B-II; C-III; D-IV

(3) A-II; B-I; C-III; D-IV

(4) A-IV; B-II; C-III; D-I

**113.** భారత దేశంలో ఋతు పవనాల వర్షపాతంపై 'మస్కరీన్ హై' ప్రభావం గురించి క్రింది ప్రకటనలను చదవండి :

A. 'మస్కరీన్ హై' అనేది వర్షాకాలంలో (ఋతుపవన) మస్కరీన్ దీవుల (దక్షిణ హిందూ మహాసముద్రంలో) చుట్టూ కనిపించే అల్పపీడన ప్రాంతం.

B. 'మస్కరీన్ హై' దక్షిణ అరేబియా సముద్రం గుండా క్రాస-ఈక్వటోరియల్ ప్రవాహానికి బాధ్యత వహిస్తుంది మరియు ఇది దక్షిణ అర్ధగోళ అనుసంధానంగా ప[ని] చేస్తుంది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**114.** కెన్-బెత్వా నది లింకు ప్రాజెక్ట్ (KBLP) నీటి పారుదల[కు] సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి :

A. ఉత్తర ప్రదేశ్‌లోని పూర్వాంచల్ ప్రాంతం నీటి భద్రత మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఇది కీలకం.

B. ప్రాజెక్టులో దౌధన్ ఆనకట్ట నిర్మాణం ద్వారా బెత్వా నది నుండి కెన్ నదికి నీటిని బదిలీ చేస్తారు.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**115.** కింది జతలను పరిగణించండి :

| ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ | | రాష్ట్రం |
|---|---|---|
| A. భిలాయ్ | : | ఛత్తీస్‌గఢ్ |
| B. బొకారో | : | జార్ఖండ్ |
| C. దోల్వి | : | మహారాష్ట్ర |
| D. దైతరీ | : | ఒడిశా |

సరైన జతలను ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే

(2) A, B, C మరియు D

(3) A మరియు B మాత్రమే

(4) B మరియు C మాత్రమే



CSB IAS ACADEMY
CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE, GANDHI NAGAR, HYDERABAD-500080

**116.** క్రింది సముద్ర ప్రవాహాలు మరియు వాటి స్థానం / రకాలని సరిపోల్చండి :

| సముద్ర ప్రవాహాలు | | స్థానం / రకం |
|---|---|---|
| A. బెంగులా కరెంట్ | I. | వెచ్చని ప్రవాహం |
| B. కురోషియో కరెంట్ | II. | శీతల ప్రవాహం |
| C. ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ | III. | పసిఫిక్ మహా సముద్రం |
| D. అగుల్హాస్ కరెంట్ | IV. | హిందూ మహాసముద్రం |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-III; C-I; D-II
(2) A-II; B-III; C-I; D-IV
(3) A-II; B-III; C-IV; D-I
(4) A-III; B-IV; C-I; D-II

**117.** భారత జనగణన వారి జనాభా ఆధారంగా పట్టణాలను ఆరు వర్గాలుగా వర్గీకరించింది. కింది వాటిలో ఏది సరిగ్గా సరి పోలేదు ?

(1) 5,000 నుండి 9,999 జనాభా కలిగిన క్లాస్ V పట్టణాలు
(2) 5,000 కంటే తక్కువ జనాభా కలిగిన క్లాస్ VI పట్టణాలు
(3) 50,000 నుండి 99,999 జనాభా కలిగిన క్లాస్ II పట్టణాలు
(4) 30,000 నుండి 49,999 జనాభాలో క్లాస్ III పట్టణాలు 20000 – 49999

**118.** అగ్ని శిలలకు సంబంధించిన క్రింది ప్రకటనలను పరిగణించండి :

A. అగ్ని శిలలు కణిక లేదా స్ఫటికాకారంగా ఉంటాయి.
B. వాటికి అవక్షేపణ శిలల వంటి పొరలు ఉండవు.
C. రసాయన శైథిల్యం వల్ల అవి తక్కువగా ప్రభావిత మవుతాయి.
D. అగ్ని శిలల్లో శిలాజాలు ఉండవు.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) B, C మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A మరియు B మాత్రమే
(4) B మరియు C మాత్రమే

**119.** కింది వారిలో భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు ఎవరు ?

A. అమర్జిత్ కౌర్
B. బేగం ఐజాజ్ రసూల్
C. హంసా జీవరాజ్ మెహతా
D. కమలా ముఖర్జీ
E. రేణుకా రే

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C మరియు E మాత్రమే
(2) B, C, D మరియు E మాత్రమే
(3) A, B, D మరియు E మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

**120.** 'ఆపరేషన్ బ్లూ స్టార్' కి సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. ఇది భారత సైన్యం చేపట్టిన ఒక అతిపెద్ద అంతర్గత భద్రతా మిషన్.
B. హర్మందిర్ సాహెబ్ కాంప్లెక్స్‌లో ఆయుధాలను పోగుచేసుకుంటున్న సిక్కు తీవ్రవాదులను తొలగించడం దీని లక్ష్యం.
C. ఆపరేషన్ బ్లూస్టార్ జూలై 1 నుండి జూలై 8, 1985 మధ్య అమృత్‌సర్‌లో జరిగింది. (1984)

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) B మరియు C మాత్రమే
(2) B మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C

**121.** కింది వాటిలో ఏది భారత సుప్రీంకోర్టు అప్పీలు అధికార పరిధి కాదు ?

(1) ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని సివిల్ కేసులు
(2) ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని క్రిమినల్ కేసులు
(3) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య జరిగే వివాదాలకు సంబంధించిన కేసులు
(4) రాజ్యాంగ వివరణకు సంబంధించిన కేసులు



CSB IAS ACADEMY

**122.** వ్యక్తి నిర్బంధ చట్టబద్ధతకు సవాలు ఎదురైనప్పుడు :

(1) రిట్ ఆఫ్ మాండమస్ దాఖలు చేయబడుతుంది
(2) రిట్ ఆఫ్ కోవారంటో దాఖలు చేయబడుతుంది
(3) రిట్ ఆఫ్ సెర్షియోరరీ దాఖలు చేయబడుతుంది
(4) రిట్ ఆఫ్ హెబియస్ కార్పస్ దాఖలు చేయబడుతుంది

**123.** ఈ క్రింది వాఖ్యాలను పరిగణించండి :

A. సామాజిక, ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యంతో కూడిన సమసమాజ స్థాపనకు రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల కల్పనను అత్యున్నత విలువలుగా ఆదేశిస్తుంది.

B. సమసమాజ సామాజిక క్రమాన్ని స్థాపించడానికి, రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులు, రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు అనే మూడు అంశాలు సామాజిక-ఆర్థిక న్యాయ సాధన మార్గాన్ని సుగమం చేస్తాయి.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

**124.** రాజ్యాంగంలోని కింది ప్రకరణలను వాటి సంబంధిత నిబంధనలతో జతపరచండి :

| ప్రకరణ | | నిబంధన |
|---|---|---|
| A. ప్రకరణ-19 | I. | ప్రజాశాంతి, భద్రతలకు లోబడి మత కార్యకలాపాలు జరపడం |
| B. ప్రకరణ-21 | II. | మానవ అక్రమరవాణ, బలవంతపు వెట్టిచాకిరి నిషేధము |
| C. ప్రకరణ-23 | III. | వాక్ స్వాతంత్ర్యం మొదలైన వాటికి సంబంధించిన కొన్ని హక్కులు |
| D. ప్రకరణ-26 | IV. | కొన్ని సందర్భాలలో అరెస్టు మరియు నిర్బంధం నుండి రక్షణ |
| | V. | వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కుల రక్షణ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-V; B-IV; C-II; D-III
(2) A-V; B-II; C-I; D-III
(3) A-III; B-V; C-II; D-I
(4) A-IV; B-III; C-I; D-II

**125.** ఈ కింది వారిలో ఎవరు తమ పదవిలో అధికారాలు, విధుల నిర్వహణ, పనితీరుపై ఏ న్యాయస్థానానికి జవాబుదారిగా ఉండరు ?

A. రాష్ట్రపతి
B. ప్రధాన మంత్రి
C. న్యాయ శాఖా మంత్రి
D. ఒక రాష్ట్ర గవర్నర్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు D మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A మరియు B మాత్రమే

**126.** ఈ కింది వాటిని పరిగణించండి :

A. సామాన్యులకు నష్టం కలిగించే విధంగా సంపద కేంద్రీకరణను నిరోధించడం
B. బాల్యం, యువతకు దోపిడి నుండి రక్షణ
C. పౌరులందరికి తగిన జీవనోపాది మార్గాలు
D. సమాజపు భౌతిక వనరులను సాధారణ శ్రేయస్సు కొరకు సక్రమంగా పంపిణీ చేయడం

పై అంశాలు వీటిలో భాగం :

(1) రాజ్యాంగంలోని రాష్ట్రాల జాబితా
(2) రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు
(3) రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు
(4) రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు

**127.** శాసన మండలికి సంబంధించి కిందివాటిని పరిగణించండి :

A. కౌన్సిల్ శాశ్వత సభ, మూడింట ఒకవంతు సభ్యులు రెండేళ్ళలో పదవి విరమణ చేస్తారు.
B. శాసన మండలి మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట ఒకవంతును స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకుంటారు.
C. రాష్ట్రంలో నివసిస్తున్న మూడు సంవత్సరాల స్థాయి పట్టభద్రులతో కూడిన ఓటర్ల ద్వారా పన్నెండవ వంతు సభ్యులు ఎన్నుకోబడతారు.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A మరియు C మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A, B మరియు C
(4) A మరియు B మాత్రమే

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**128.** TSR సుబ్రమణియన్ కమిటి (2014) కింది వాటిలో దేనికి సంబంధించినది ?

(1) ముస్లిం వివాహ చట్ట రద్దు

(2) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం

(3) అంతర్గత, బాహ్య ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం ప్రయత్నాలు

(4) పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం

**129.** ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. రాజ్యాంగ బాధ్యతలను న్యాయంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించడానికి, గవర్నర్ పై రాజ్యాంగం కల్పించని పదవులు, అధికారాలతో భారం వేయకూడదు.

B. గవర్నర్‌ను విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా చేయడం, తద్వారా అతనికి / ఆమెకు అధికారాలను అప్పగించడం చారిత్రాత్మకంగా కొంత ఔచిత్యాన్ని కలిగి ఉన్నపటికి నేడు కాల, పరిస్థితుల మార్పుతో అది ఉనికిని కోల్పోయింది.

పైన పేర్కొన్నవి క్రింది సిఫార్సులలో భాగం :

(1) నూతన విద్యావిధానం – 2020

(2) నెషనల్ నాలెడ్జ్ కమీషన్

(3) జస్టిస్ ఎమ్.ఎమ్. పుంఛీ కమీషన్

(4) కొఠారి కమీషన్

**130.** ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. భారత రాజ్యాంగంలోని ప్రకరణ 356 ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించడానికి సంబంధించినది.

B. ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సమయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్నుల విభజనకు సంబంధించిన నిబంధనలను రాష్ట్రపతి నిలిపివేయ వచ్చును.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**131.** కాకతీయుల కాలంలో పండిత త్రయముగా పేరొందిన ముగ్గురు ఆచార్యులు ఎవరో గుర్తించుము ?

(1) విశ్వేశర పండితుడు, మల్లిఖార్జున పండితుడు మరియు మంచన పండితుడు

(2) శ్రీపతి పండితుడు, పాలకురికి సోమనాథుడు మరియు మంచన పండితుడు

(3) మల్లిఖార్జున పండితుడు, పాలకురికి సోమనాథుడు మరియు విశ్వేశ్వర పండితుడు

(4) శ్రీపతి పండితుడు, మల్లిఖార్జున పండితుడు మరియు మంచన పండితుడు

**132.** ఈ క్రింది జతలను పరిగణించండి :

| చర్చిలు | | హైదరాబాద్‌లోని ప్రాంతం |
|---|---|---|
| A. సెయింట్ జాన్స్ చర్చి | : | బొల్లారం |
| B. హోలీ ట్రినిటీ చర్చి | : | తిర్మల్‌గిరి |
| C. సెయింట్ మేరీ చర్చి | : | సికింద్రాబాద్ |
| D. సెయింట్ జార్జి చర్చి | : | అబిడ్స్ |

సరైన జతను ఎంచుకొండి :

(1) C మరియు D

(2) A మరియు D

(3) A మరియు B

(4) B మరియు C

**133.** 19 వ శతాబ్దం ప్రారంభంలో హైదరాబాద్‌లో జోరాస్ట్రియన్ ఇరానీ వలసదారులు ఏ వంటకాన్ని పరిచయం చేశారు ?

(1) ఖుబానీ కా మీఠా

(2) ఛాయి

(3) బిర్యానీ

(4) హలీమ్

**134.** కుతుబ్ షాహీ కాలంలో, హిందూ మరియు ముస్లిం ప్రముఖులు ఇద్దరూ "కులా" మరియు "ఖబా" లతో కూడిన దుస్తులను ధరించేవారు. ఈ రెండు పదాల అర్థం ఏమిటి ?

(1) చొక్కా మరియు ధోతీ

(2) హెడ్‌బ్యాండులు మరియు టై

(3) టోపి మరియు పొడవైన కోటు

(4) ప్యాంటు మరియు బెల్ట్



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**135.** తెలంగాణలో ఆశ్రిత కులాల ప్రధాన వృత్తిగా క్రింది వాటిలో ఏది పరిగణించబడింది?
(1) యాచించడం
(2) పోడు సాగు
(3) చాపలు మరియు బుట్టలు అల్లిక
(4) వేట

**136.** 'పంజతన్-ఇ-పాక్' అనగా నేమి ?
(1) షియా ముస్లింలు విశ్వాసము ప్రకారము ఐదుగురు పవిత్రమైన వారు అనగా మొహమ్మద్, ఆలీ, ఫాతిమా, హసన్ మరియు హుసేన్‌ల పేర్లు ఆలమ్ (చిహ్నము) లో పొందు పరచడమైంది.
(2) దక్కన్‌లోని ముస్లింలు జరుపుకునే ఐదు ముఖ్యమైన పండుగలు.
(3) ప్రతి ముస్లిం అనుసరించ వలసిన ఐదు ముఖ్యమైన విధులు.
(4) ప్రతి ముస్లిం అనుసరించే ఐదు ముఖ్యవిధులు ఆలమ్ (చిహ్నము) లో పొందు పరుచబడినవి. ఈ ఆలమ్ 15, 16 శతాబ్దములో దక్కన్‌లో సృష్టించబడింది.

**137.** ఏ కాకతీయ సామంత పరిపాలకుల కుటుంబ చరిత్ర గురించి 'శివయోగసారము' వివరిస్తున్నది ?
(1) కోట నాయకులు
(2) మల్యాల నాయకులు
(3) ఇందులూరి నాయకులు
(4) చెరకు నాయకులు

**138.** కాకతీయుల కాలమునాటి ఈ క్రింది ప్రవచనములను పరిగణించుము ?
A. కాకతీయుల కాలంలో ప్రజలకు ప్రాతినిధ్యం గురించి చెప్పవలసి వచ్చినప్పుడు సాధారణంగా వారిని 'అష్టాదశప్రజలు' గా సంభోదించేవారు.
B. ప్రజలు ఈ కాలంలో కార్పోరేట్ జీవన విధానాన్ని అవలంబించారు.
C. ఈ కాలంలో 'సమయాచార' అను పేరుతో కుల సంఘాలను ఏర్పరుచుకొని ఆయా సంఘ సభ్యుల భాగోగులు చూసేవారు.
D. బ్రాహ్మణ గ్రామాలు సాధారణంగా 'అసమఖ్యాతులు' అనే సంఘం పేరుతో పిలువబడేవి.

పై ప్రకటనలో ఏవి సరైనవి కావు ?
(1) C మరియు D
(2) A మరియు D
(3) A మరియు B
(4) B మరియు C

**139.** క్రింది వాటిని జత పరుచుము :

| | చిత్రకారులు | | మొఘల్ రాజులు |
|---|---|---|---|
| A. | మీర్ సయ్యద్ ఆలీ | I. | హుమాయున్ |
| B. | దశవంత్ | II. | అక్బర్ |
| C. | ఉస్తాద్ మన్సూర్ | III. | జహంగీర్ |
| D. | మీర్ హాషిమ్ | IV. | షాజహాన్ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A-I; B-III; C-II; D-IV
(2) A-III; B-I; C-IV; D-II
(3) A-I; B-II; C-III; D-IV
(4) A-II; B-IV; C-I; D-III

**140.** అబుల్ ఫజల్ ప్రకారము, ఉన్ని వస్త్రాలు తయారు చేయుటకు అక్బర్ వెయ్యి కార్ఖానాలను ప్రారంభించెను. ఈ క్రింది ప్రదేశములలో ఎక్కడ వీటిని స్థాపించెను ?
(1) లాహోర్
(2) అమృత్‌సర్
(3) సూరత్
(4) ఢాకా

**141.** ఈ క్రింది వ్యాఖ్యానాలలో సరైన సమాధానము/లు కనుగొనుము :
A. 1875 సంవత్సరములో ఆర్య సమాజ్‌ను స్వామి దయానంద సరస్వతి ప్రారంభించెను.
B. కర్మ కాండలను, మూఢ నమ్మకాలను వివేకానందుడు ఖండించెను.
C. హిందూ మత పునర్జీవనము మరియు బలోపేతానికి దివ్య జ్ఞానులు దోహదం చేసారు.
D. సిక్కు గురుద్వారాలను ప్రక్షాలణము చేసేందుకు 1920 లలో పంజాబ్‌లో అకాలీ ఉద్యమము ప్రారంభమయింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) B, C మరియు D
(2) A, B, C మరియు D
(3) A, B మరియు C
(4) A, B మరియు D

**142.** "ఇల్‌టుట్‌మిష్ రెండు పాలరాతి సింహాల విగ్రహాలు చెక్కించాడు. వాటి మెడలో గంటలు కట్టించాడు. ఎవరైనా ఈ గంటలు మోగించి సుల్తాన్ నుండి న్యాయం పొందవచ్చు." ఈ క్రింది రచయితలలో ఎవరు ఈ ప్రకటనను నమోదు చేశారు ?
(1) ఇసామి
(2) మాలిక్ కుతుబ్-ఉద్-దిన్
(3) మిన్హాజ్-ఉస్-సిరాజ్
(4) ఇబ్న్ బటూటా

**143.** అయితే సింహాసనం లేక శవపేటిక (యా తక్త్, యా తక్తా) అనే సామెత ఏ దేశానిది ?
(1) పర్షియా
(2) అరేబియా
(3) హిందుస్థాన్
(4) తుర్కిస్థాన్



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

**144.** ఈ క్రింది జతలలో ఏది సరైనది **కాదు :**

A. సోమనాథ ఆలయం : సోలంకీలు

B. కందారియ మహాదేవ ఆలయం : చౌహానులు

C. అయిహోల్ ఆలయం : బాదామి చాళుక్యులు

D. కోణార్క్ ఆలయం : చందేలులు

(1) B మరియు D మాత్రమే

(2) A మరియు D మాత్రమే

(3) A మరియు B మాత్రమే

(4) B మరియు C మాత్రమే

**145.** వరంగల్ కోట మరియు కోటలోని లోపల కట్టడములను పరిగణించుము :

A. వరంగల్ కోటలోని షితాబ్‌ఖాన్‌చే నిర్మించబడ్డ 'కుష్ మహల్', మాండులోని 'హిందోల మహల్' యొక్క నమూన.

B. ప్రతాపచరిత్ర, సిద్దేశ్వర చరిత్ర మరియు క్రీడాభిరామము వరంగల్ కోటను గురించి విలువైన సమాచారము తెలుపుచున్నాయి.

C. ప్రతాపచరిత్ర గ్రంథము ప్రకారము వరంగల్ కోటలో 88 బురుజులు (కొట్టలములు) కల్గియున్నవి.

D. శివయోగసారము అను గ్రంథము ప్రకారము వరంగల్ కోట శిలాపలకమును గణపతిదేవుడు వేయించెను.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) C మరియు D మాత్రమే

(2) A మరియు D మాత్రమే

(3) A మరియు B మాత్రమే

(4) B మరియు C మాత్రమే

**146.** ఆజీవిక తత్వశాస్త్రం ప్రకారం, ఒక వ్యక్తి జీవితాన్ని నిర్ణయించే ప్రధాన భావం ఏది ?

(1) అర్థ (2) నియాతి

(3) కర్మ (4) ధర్మ

**147.** సరికాని జత/జతలను గుర్తింపుము :

| | రచయిత | | రచన |
|---|---|---|---|
| A. | భాస | : | ద్రదీర చారుదత్త |
| B. | దండిన్ | : | దశకుమారచరిత్ర |
| C. | సుబంధు | : | వాసవదత్త |
| D. | భారవి | : | రావణవధ |

(1) A మరియు D మాత్రమే

(2) C మరియు D మాత్రమే

(3) A మాత్రమే

(4) B మాత్రమే

**148.** దక్షిణ భారత దేశం నాట్యానికి సంబంధించిన స్వచ్ఛమైన శాస్త్రీయ పద్ధతులకు నిలయం. ఆంధ్ర మరియు తమిళనాడులలో, దేవదాశీలు ఒంటి నృత్యము మరియు నృత్య-నాటకములను ప్రదర్శిస్తు ఈ నృత్య సంప్రదాయాన్ని సజీవంగా ఉంచారు. దక్షిణ భారత దేశంలో ఈ నృత్య నాటకాలను ఏమని పిలుస్తారు ?

(1) ఆంగిక అభినయం (2) ఆలంబనం

(3) చౌ నృత్యము (4) కుశవంజీలు

**149.** సిక్కులకు సంబంధించి క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :

A. గోయింద్‌వాల్ గ్రామంలో గురు అమర్ దాస్ నిర్మించిన 84 మెట్ల బావి సిక్కుల మొదటి పుణ్య క్షేత్రం అయింది.

B. 1589 లో గురు అర్జన్ దేవ అమృత్‌సర్‌లో హార్‌మందిర్ సాహిబ్ దేవాలయం (స్వర్ణ దేవాలయం) నిర్మించాడు.

C. హార్‌మందిర్ సాహిబ్ ఎదురుగా అకాల్ తక్త్ అని పిలువబడే ఒక ఎత్తైన వేదికను గురు హార్‌గోవింద్ నిర్మించాడు.

D. 1699 లో గురు గోవింద్ సింగ్ శివాలిక్ పర్వత ప్రాంతంలోని ఆనంద పూర్‌లో 'ఖాల్సా'ను ప్రవేశ పెట్టి అక్కడ స్థిరపడ్డాడు.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) B, C మరియు D

(2) A, B, C మరియు D

(3) A మరియు B

(4) A, B మరియు C

**150.** "భారతదేశం యొక్క ఈ వజ్రం, మహారాష్ట్ర యొక్క ఈ ఆభరణం ఈ కార్మికుల యువరాజు ........ అతనిని చూసి అనుకరించడానికి ప్రయత్నించండి." అని గోపాల కృష్ణ గోఖలే గురించి ఎవరు వ్యాఖ్యానించారు?

(1) మహాత్మా గాంధీ

(2) జి.వి. జోషి

(3) బి.ఆర్. నంద

(4) బాల్ గంగాధర్ తిలక్



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

# SPACE FOR ROUGH WORK

CSB IAS ACADEMY




CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080

CSB IAS ACADEMY

7. హాల్ టికట్ లో ఇవ్వబడిన హాల్ టికట్ నంబర్ ను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో OMR సమాధాన పత్రపు సైడ్ 1-లో ఇవ్వబడిన సరియైన వృత్తాలలో నింపాలి. హాల్ టికట్ నంబరను తప్పుగా నింపటం లేదా అస్సలు నింపకపోయినచో మీ సమాధాన పత్రం మూల్యాంకనం చేయబడదు. మరియు మీ అభ్యర్థిత్వం ఎటువంటి నోటీస్ ఇవ్వకుండానే తిరస్కరించబడును.

**ఉదా** :- హాల్ టికట్ నంబరు 1309102001 అయితే ఈ క్రింది విధంగా నింపాలి :

**Hall Ticket Number**




8. సమాధాన పత్రం లో కేటాయింపబడిన స్థలంలో ఇన్విజిలేటర్ సంతకం తీసుకోవాలి.అభ్యర్థి కూడా OMR సమాధాన పత్రంలో కేటాయించిన స్థలంలో తప్పనిసరిగా సంతకం చేయాలి.
9. ప్రశ్నా పత్రం లో కేటాయించిన స్థలంలో మాత్రమే చిత్తు పని చేయవలెను. పరీక్ష గదిలోకి ప్రశ్నా పత్రం, సమాధాన పత్రాలే తప్ప మరే ఇతర కాగితాలు అనుమతింపబడవు.
10. ప్రశ్నా పత్రాలలో సమాధానాలను గుర్తుపెట్టడం తీవ్రంగా పరిగణింపబడును.
11. ద్వి భాషా ప్రశ్నా పత్రము నందు ఇంగ్లీష్ వర్షన్ మరియు తెలుగు/ఉర్దూ వర్షన్ ల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ వర్షన్ లో ఉన్నదే అంతిమంగా పరిగణించబడుతుంది.
12. పరీక్ష గదిలో కాలిక్యులేటర్లు, మాథమాటికల్ టేబుల్స్, లాగ్ బుక్స్, పేజర్స్, సెల్ ఫోన్స్ లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించడం నిషేదం.
13. నామినల్ రోల్స్ లో ముద్రింపబడిన తన వ్యక్తిగత వివరాలు సరియైనవని ధృవీకరించుకున్న తర్వాత అభ్యర్థి తనకివ్వబడిన ప్రశ్నాపత్రం యొక్క క్వశ్చన్ బుక్ లెట్ నంబర్ ను నామినల్ రోల్ లో దానికై కేటాయింపబడిన స్థలంలో రాసి సంతకం చెయ్యాలి.
14. పరీక్ష పూర్తయ్యే వరకు ఏ ఒక్క అభ్యర్థి కూడా పరీక్ష గదిని విడచి వెళ్ళటానికి అనుమతించబడదు.
15. పరీక్ష అనంతరం పరీక్ష గదినుండి బయటకు వెళ్ళే ముందు ప్రతి అభ్యర్థి OMR సమాధాన పత్రాన్ని ఇన్విజిలేటర్ కు తప్పనిసరిగా అప్పగించి వెళ్ళాలి. లేనిచో అతనిపై మాల్ ప్రాక్టీస్ కింద చర్యలు తీసుకోబడును.
16. పరీక్ష అనంతరం ప్రశ్నా పత్రాన్ని అభ్యర్థులు తమ వెంట తీసుకొని వెళ్ళవచ్చు.
17. ఒక అభ్యర్థి క్రింది ఏ చర్యలకు పాల్పడినను అతని OMR సమాధాన పత్రం మూల్యాంకనం చేయబడదు :
    - (i) OMR సమాధాన పత్రం పై హాల్ టికట్ నంబరును దానికి కేటాయించిన స్థలంలో కాక ఏ ఇతర స్థలంలో రాసినను.
    - (ii) పరీక్షకు ఏమాత్రం సంబంధం లేని విషయం, ఉదా :- మత సంబంధ చిహ్నాలు, పదాలు, ప్రార్థనలు లేదా ఏ ఇతర సమాచారాన్నైనా OMR జవాబు పత్రం పై రాసినట్లయితే.
    - (iii) వృత్తాలను నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను కాక ఏ ఇతర పెన్నులను ఉపయోగించినను.
    - (iv) (a) హాల్ టికెట్ నంబర్ను బబ్లింగ్ చేయటం మరచిపోయినను లేదా ఒక వరసలోని ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపిననూ, లేదా అభ్యర్థి తనకు కేటాయించిన హాల్ టికెట్ నంబర్ కాక ఇతర హాల్ టికెట్ నంబరును కానీ బబ్లింగ్ చేసినచో.
      (b) క్వశ్చన్ బుక్ లెట్ నంబర్ను బబ్లింగ్ చేయటం మరచిపోయినను లేదా ఒక వరసలోని ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపిననూ లేదా అభ్యర్థి తనకు కేటాయించిన క్వశ్చన్ బుక్ లెట్ నంబరును కాక ఇతర హాల్ టికెట్ నంబరును కానీ బబ్లింగ్ చేసినచో.
    - (v) సమాధాన పత్రం పై వృత్తాలను తప్పుగా/అసంపూర్ణంగా నింపినచో లేక ✔ లేదా ✖ వంటి గుర్తులను వృత్తాలలో గీసినచో.
    - (vi) సమాధాన పత్రం లో తెల్ల సిరా (వైట్నర్)ను ఉపయోగించినచో.
    - (vii) సమాధాన పత్రం పై వృత్తాలను చాక్ పీస్ పౌడర్ తో రుద్దటం, బ్లేడ్ తో గీయటం వంటి చర్యలకు పాల్పడినట్లయితే.
    - (viii) ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ పద్ధతులను అవలంబించినను.
18. పై ఏ కారణంవల్లనైననూ అభ్యర్థుల యొక్క సమాధాన పత్రాలు మూల్యాంకనం చేయబడకపోయినా లేదా వారి అభ్యర్థిత్వం రద్దు చేయబడినా, ఈ విషయంలో కమిషన్ తో ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరములకు అనుమతింపబడదు.
19. పరీక్షకు హాజరైన అందరి అభ్యర్థుల OMR సమాధాన పత్రాల యొక్క డిజిటల్ కాపీలు, ఇమేజ్ స్కానింగ్ అయిన తర్వాత కమీషన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచబడును.

7. Mark your Hall Ticket No. as given in the Hall Ticket with Blue/Black Ball point pen by darkening appropriate circles on side 1 of the OMR Answer Sheet. Incorrect/not encoding of Hall Ticket No., will lead to invalidation of your Answer Sheet and also will lead to rejection of your candidature without any further notice.

*Example :* If the Hall Ticket No. is 1309102001, fill as shown below :

**Hall Ticket Number**



8. Get the signature of the Invigilator affixed in the space provided in the Answer Sheet. Candidate should sign in the space provided in the OMR Answer Sheet.
9. Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No other loose sheet of paper will be allowed into the Examination hall.
10. Do not mark answer choices on the Question Booklet. Violation of this will be viewed seriously.
11. In case of any discrepancy between English and Telugu/Urdu versions of the questions (in Bilingual Paper), English Version of the question shall be treated as final.
12. Use of Calculators, Mathematical Tables, Log Books, Pagers, Cell Phones or any other electronic gadgets is strictly prohibited.
13. The candidate should write the Booklet number and Sign in the space provided in the Nominal Rolls while ensuring the Bio-data printed against his/her name is correct.
14. No candidate should leave the examination hall until completion of examination time.
15. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet to the Invigilator, failing which action will be taken for malpractice.
16. Candidates are permitted to take away the Question Paper with them after completion of the exam.
17. The OMR Answer Sheet will be invalidated, if the candidate :
    - (i) writes the Hall Ticket No. in any other place of OMR Answer Sheet, except in the space provided for the purpose.
    - (ii) writes irrelevant matter, including the religious symbols, words, prayers or any communication whatsoever, in any place of the OMR Answer Sheet.
    - (iii) uses other than Blue/Black ball point pen to darken the circles.
    - (iv) (a) forgets to bubble or bubbles multiple circles in a column or bubbles other's Hall Ticket Number/other than that allotted to him/her in the Hall Ticket circles.
      (b) forgets to bubble or bubbles multiple circles in a column or bubbles other's Question Booklet Number/other than that allotted to him/her in the Question Booklet circles.
    - (v) resorts to wrong/erroneous/incomplete bubbling of circles or using ✔ or ✖ in the circles.
    - (vi) uses whitener on the answer sheet.
    - (vii) attempts any type of tampering (rubbing the circles with chalk powder/scratching the circles with razors, etc.) on the OMR Answer Sheet.
    - (viii) adopts any method of malpractice.
18. No correspondence will be entertained in this matter by the Commission, if the Answer Sheet is invalidated or his/her candidature is rejected due to the above reasons.
19. Digital copies of the OMR Answer Sheets of all the candidates appearing for the examination will be made available on the Commission's website after image scanning.

CSB IAS ACADEMY



CSB IAS ACADEMY, NEAR SUB-REGISTRAR OFFICE,
GANDHI NAGAR, HYDERABAD-500080